# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.24.10.2025.**

**సురక్షా కార్యక్రమం లో బాగంగా నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి. ఎస్ గారికి 10 లక్షల రూపాయల నగదును చెక్ రూపంలో అందించిన చందన బ్రదర్స్ వారు.**

ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రజల భద్రత అంటే కేవలం భరోసా కాదు నిరంతర పర్యవేక్షణ కూడా అంటూ కమిషనరేట్ పరిధిలోని 321 గ్రామాలు, 20 మండలాలు, 4 మునిసిపాలిటీలు, ఒక నగరపాలక సంస్థ, 64 వార్డులు మొత్తం 1211 చ.కిలోమీటర్లు అంతా నిరంతర సి.సి.కెమెరాల పర్యవేక్షణలో ప్రతి గ్రామం ప్రతి వీధి సి.సి.కెమెరాల పర్యవేక్షణలో ఉండాలనేది లక్ష్యంగా సురక్షా 360 కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేసి నగరంలో సి.సి.కెమెరాల ద్వారా నేరాలను అదుపులోనికి తీసుకు వచ్చారని, అదే విధంగా ఆదునిక సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించుకుని తక్కువ సమయంలో నేరస్తులను గుర్తించి వారిని అరెస్టు చేయడంతోపాటు బాధితులకు స్వాంతన చేకూరేలాగా చర్యలు తీసుకొంటున్నారని, సైబర్ నేరాలను జరుగకుండా అన్ని విధాలుగా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు దానిలో అన్ని బ్యాంకుల అదికారులను మరియు సిబ్బందిని కూడా మమేకం చేసి వారి ద్వారా కూడా సైబర్ నేరాలు జరుగకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించి విజయవాడ నగరంలో సైబర్ నేరాలు జరగకుండా కట్టడి చేశారని, అదే విధంగా కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలు కూడా సురక్షితంగా ఉండాలని ఉద్దేశంతో ప్రతి ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతున్న నేపథ్యంలో చందనా బ్రదర్స్ వారు ఈ సురక్షా కార్యక్రమానికి తమ వంతు సహాయంగా కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయు నిమిత్తం 10 లక్షల రూపాయల నగదును చెక్ రూపంలో ఈ రోజు పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారికి అంధించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సౌత్ ఏ.సి.పి. శ్రీ డి.పావన్ కుమార్ గారు, కృష్ణ లంక ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్.ఎస్.వి నాగరాజు గారు, చందన బ్రదర్స్ మేనేజర్ నూలు మల్లికార్జున రావు గారు, తదితరులు పాల్గొన్నారు.

* * *